https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

01, మార్చి,2026

సంపుటి : 10

సంచిక : 125

పేజీలు : 8.00

వెల : 5.00




## ఇరాన్‌పై యుద్ధంతో క్రూడ్ ఆయిల్‌కు కొరత

- భారీగా ధరలు పెరిగే అవకాశం ఉందని వెల్లడి
- క్రూడ్ ధర 2? మేర పెరిగి, బ్యారెల్‌కు 72.48
- డాలర్ల వద్ద స్థిరపడింది
- దిగుమతులపై ఆధారపడిన భారతదేశంలోని సామాన్యుడి జేబుకు చిల్లు

## రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతిభద్రతలు

- ఎమ్మెల్యే కాటిపల్లికే రక్షణ లేకుండా పోయింది
- అసెంబ్లీలో కామారెడ్డి వ్యవహారంపై నిలదీస్తాం
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టీకరణ




# సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు

- పేలుడు ఘటన తరవాత యజమాని పరార్
- మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ
- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత ప్రభుత్వం అండగా
- ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



హైదరాబాద్,తరంగాలు

మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

## రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం

- శ్రీవారి ముడుపు పత్రం పథకం' ప్రారంభం
- విద్య, భద్రత, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం
- రూ.120 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో వంటశాల
- టీటీడీపై అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు




తిరుమల,తరంగాలు

టీటీడీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బ్జడెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టీటీడీ బోర్డు సబ్ కమిటీ సిఫార్సుల మేరకు టీటీడీ చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు గాను రూ.118.89 కోట్లు కేటాయింపు చేశారు.. ఇందులో భాగంగా డిజిటల్ క్లాస్ రూములు, అదనపు హాస్టల్ బ్లాకులు, వంట గదుల ఆధునీకరణ, ఇతర మౌళిక సదుపాయాలు వంటి సమూలమైన మార్పులను తీసుకొచ్చేందుకు ఆమోదం ఇచ్చింది. భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం 'శ్రీవారి ముడుపు పత్రం పథకం' ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం భక్తులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు వేస్తున్నారు. ఇందుకు బదులుగా భక్తులు తిరుమలలో

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం

కాకినాడ ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి



హైదరాబాద్,తరంగాలు

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు.

## పాత పద్ధతి నుంచి.. సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే

మిగతా 2లో

- ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు
- ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం

హైదరాబాద్,తరంగాలు

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు




పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది

ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం




వాషింగ్టన్,తరంగాలు

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు

మిగతా 2లో

# సచివాలయంలో బాధిత కుటుంబాలకు నేరుగా చెక్కులు





అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.
ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# పాత పద్ధతి నుంచి..
## సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే

ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి.. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..
సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి
నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే.. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు
శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు..
ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

## రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతిభద్రతలు

కామారెడ్డి,ఫిబ్రవరి28 తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.
రానున్న అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూర్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్ఎస్ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

హైదరాబాద్,ఫిబ్రవరి28 హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు.

## రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం

ఏర్పాటు చేసే కౌంటర్లలో చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో వేయవచ్చు. తద్వారా భక్తులు నగదు, నాణెలు తీసుకువచ్చేందుకు ఉన్న ఇబ్బందులు తొలగుతాయి. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో అన్న ప్రసాద భవనం, ఆధునిక వంటశాలను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ రూ.100 కోట్ల నుండి రూ.120 కోట్లు విరాళం అందించేందుకు ముందుకు రావడంతో పనులు ప్రారంభించేందుకు ఆమోదం ఇచ్చారు. ఆలయాలు, ప్రాకారాలు, రాజ గోపురాలు తదితర నిర్మాణాలకు అయ్యే ఖర్చును దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా శ్రీవాణి ట్రస్టు మార్గదర్శకాలను మార్పు చేసేందుకు ఆమోదం ఇచ్చారు. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవ ంతుడి విగ్రహం ఏర్పాటుకు గాను డ్రై ఐల్యాండ్ నిర్మించేందుకు నిర్ణయం. అందుకుగాను రూ.20 .17 కోట్లతో పనులకు ఆమోదం. కోయంబత్తూర్, గువహటి, బెలగావి, అదేవిధంగా పాట్నా వద్ద మోకామ నగరంలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు టీటీడీకి కేటాయించిన భూమిని తీసుకునేందుకు ఆమోదం. వకుళమాత ఆలయంలో అక్షర గోవిందం పేరుతో అక్షరాభాస్య కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయం. ఒంటిమిట్ట



శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసే దాదాపు 70 వేల మంది భక్తులకు ఈ ఏడాది అదనంగా రూ.50 విలువ చేసే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందించాలని నిర్ణయించాం. గత ఏడాది తలంబ్రాల ప్యాకెట్ కిట్‌ను అందించిన విషయం తెలిసిందే. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకునేలా రూ. 4.25 కోట్లతో విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయిం చాందేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయా లు, సత్రాలు, విశ్రాంతి భవనాలు, యాత్రికుల వసతి సముదా యాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు తిరుప తిలోని టీటీడీ పరిపాలనా భవనంలో రూ.10.75 కోట్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం.

## ఇరాన్‌పై యుద్ధంతో క్రూడ్ ఆయిల్‌కు కొరత

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28
ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతుం డటంతో ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సెగలు రేగుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా అంతర్జా తీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా పరుగులు తీయడం ప్రారంభించాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లోనే బ్రెంట్ క్రూడ్ ధర 2? మేర పెరిగి, బ్యారెల్‌కు 72.48 డాలర్ల వద్ద స్థిరపడింది. యుద్ధం గనుక మరిన్ని రోజులు కొనసాగితే.. ఈ ధర బ్యారెల్‌కు 80 డాలర్ల మార్కును దాటుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దిగుమతులపై ఆధారపడిన భారతదేశంలోని సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణం కానుంది. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఇరాన్ ఉత్తరాన.. ఒమన్, యూఏఈ, దక్షిణాన ఉన్న ఈ సన్నని సముద్ర మార్గం ప్రపంచ చమురు సరఫరాకు గుండెకాయ లాంటిది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే క్రూడ్, ఒఔఉలో దాదాపు 20 నుంచి 30 శాతం ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఒకవేళ ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధిస్తే.. ప్రపంచ ఇంధన మార్కెట్ కుప్పకూలే ప్రమాదం ఉంది. రోజుకు దాదాపు 2 కోట్ల బ్యారెళ్ల చమురు ఈ మార్గం ద్వారానే సరఫరా అవుతుండటంతో.. సప్లై చైన్ తెగిపోయి పెట్రో ధరలు ఆకాశాన్ని తాకడం ఖాయం. భారత్ విషయానికి వస్తే.. మన దేశానికి అవసరమైన క్రూడ్ లో దాదాపు 60-70 శాతం పశ్చిమ ఆసియా దేశాల నుండే వస్తోంది. ప్రస్తుతం భారత్ ఇరాన్ నుంచి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినప్పటికీ.. సౌదీ అరేబియా నుంచి 13-17?, ఇరాక్ నుంచి 24?, యూఏఈ వంటి దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ దేశాలన్నీ చమురు రవాణాకు హోర్ముజ్ జలసంధినే వాడుతుంటాయి. ఈ నేపథ్యంలో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంటే.. రవాణా ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరిగి దేశీయంగా పెట్రోల్, డీజిల్ లీటరు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు, ఇంధన ధరల పెంపు నిత్యావసర వస్తువుల రేట్లను భారీగా పెంచేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమెరికా తన క్షిపణి దాడులను ఇరాన్ సైనిక స్థావరాలకే పరిమితం చేసినప్పటికీ.. ఇరాన్ గనుక ఆర్థికపరమైన ఒత్తిడి తెచ్చేందుకు చమురు సరఫరాను అడ్డుకుంటే పరిస్థితి చేయిదాటిపోతుంది. దాదాపు 500 బిలియన్ డాలర్ల విలువైన క్రూడ్ ట్రేడ్ ఈ చిన్న సముద్ర మార్గంపైనే ఆధారపడి ఉంది. ఇరాన్ తన సైనిక బలగాలను హోర్ముజ్ ప్రాంతంలో మోహరించడం అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

బహిరంగంగా తొలిసారికీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విమక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.

## బాణాసంచా పేలుడు ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

**బాధితులకు అండగా ఉంటామని ప్రకటన**
**వైద్యసేవలను అందుబాటులో ఉంచాలన్న సత్యకుమార్**



అమరావతి,ఫిబ్రవరి28 కాకినాడలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై పలువురు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారికి నివాళు లర్పిం చారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు మృత్యువాతపడటం మాటలకందని విషాదమన్నారు. మృతులకు నివాళులర్పించారు మంత్రి. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు.
వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి సత్య కుమార్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్యశాఖ సెక్రటరీ, డీఎంఈ, డీఎంహెచ్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని సంఘటనా స్థలానికి వెంటనే పంపాలని.. అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం 01,మార్చి 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## పస్తం శంకర్‌కు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ





**వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 28,తరంగాలు:** ప్రమాదవశాత్తు గాయపడిన డివిజన్ అధ్యక్షుడిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పరామర్శించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ గ్రామానికి చెందిన డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పస్తం శంకర్ ఇటీవల చొప్ప మిషన్ ప్రమాదంలో కుడి చేయి వేళ్లు కట్ అవ్వగా ప్రస్తుతం హన్మకొండలోని గార్డియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆస్పత్రికి వెళ్లి శంకర్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించి, ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అనంతరం ఐనవోలు మండల పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన గండె మనోజ్ ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదానికి గురై గాయపడగా, అతని కూడా పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఎమ్మెల్యే వెంట 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మరియు ఇతర నాయకులు ఆస్పత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన
# పెంపొందించుకోవాలి

ప్రిన్సిపల్ దిలీప్ సింగ్ ఠాగూర్





**వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 28,తరంగాలు** :విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంపొందించుకుని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని శ్రీ అరబిందో పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్ సింగ్ ఠాగూర్ ఆకాంక్షించారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎక్స్‌పో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టుల నమూనాలను ప్రదర్శించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ దిలీప్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ విద్యార్థుల మేధో శక్తిని పెంచడానికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచే సైన్స్ పై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏటీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ, అకాడమిక్ డిన్ వీరన్న, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## సుదిమళ్ళలో ఆచార్యుల అభ్యాస వర్గ ముగింపు కార్యక్రమం






**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి, 28( తరంగాలు):** ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీ హైదరాబాద్ ఏకల్ అభియాన్ ఉత్తర తెలంగాణ సంభాగ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో కొత్తగా నియమించబడిన ఆచార్య మాతాజీలకు మూడు రోజుల శిక్షణ. ఇల్లందులోని యూత్ ట్రైనింగ్ సెంటర్ సుద్ధిమళ్ళ లో జరిగిన ఆచార్యుల అభ్యాస వర్గ ముగింపు కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ జెడియం హరికృష్ణ పాల్గొని,ఏకల్ విద్యాలయాల ద్వారా గ్రామాలలో పిల్లలకు చదువు తో పాటు సంస్కృతి, సాంప్రదాయాలపై చేసే సేవ ఎంతో గొప్పదని వారు తెలిపారు.ఏకల్ అభియాన్ చేస్తున్న కృషిని అభినందించారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, తన అనుభవాలను పంచుతూ గ్రామాలలో ఆచార్యులుగా సేవలు అందిస్తూ స్వచ్ఛభారత్ చట్టాలపై అవగాహన గాయత్రి యజ్ఞాలు, దీప యజ్ఞాలు,సంస్కారాలు గాయత్రీ పరివార్ కార్యకర్తలతో కలసి గ్రామ ప్రజలకు సేవలు అందించాలని హాజరైన వారిని కోరారు.ఈ కార్య క్రమంలో ఉత్తర తెలంగాణ సంభాగ్ సమితి ఉపాధ్యక్షులు బోడ పున్యానాయక్ , భద్రాద్రి కొత్తగూడెం అంచల్ సమితి అధ్యక్షులు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్,ఉపాధ్యక్షులు అప్పలరాజు, కార్యదర్శి వాసుదేవరావు లు కలిసి,వారికి జ్ఞాపికను బహుకరించారు. అలాగే ఏకల్ అభియాన్ పూర్తి సమయ కార్యకర్తలందరు కలిసి ఆచార్య మార్గదర్శిక కరదీపికను అందజేశారు.

## ప్రార్థించే పెదవుల కన్నా
# సాయం చేసే చేతులు మిన్న

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

గ్రామాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం బాలవికాస ప్రధాన లక్ష్యం అని ప్రశంస...
చెరువుల పూడికతీత, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాలకు అభినందనలు
పోలీస్ సేవలో ఉన్నప్పుడు బాలవికాసతో కలిసి చేసిన త్రాగునీటి కార్యక్రమాల స్మరణ
భవిష్యత్ తరాలకు శుద్ధమైన నీరు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత
తమ స్వగ్రామంలో కూడా తల్లిదండ్రుల పేరిట బాలవికాస సేవలు కొనసాగుతున్నట్లు వెల్లడింపు
బాలవికాస తాగు నీటి శుద్ధీకరణ పథక కమిటీల మహాసభ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు










**హన్మకొండ ప్రతినిధి,28 ఫిబ్రవరి,తరంగాలు** :ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మదర్ థెరిస్సా పేర్కొన్నట్లు, గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు బాలవికాస చేపడుతున్న సేవలు అభినందనీయమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.కాజీపేట లో బాలవికాస తాగు నీటి శుద్ధీకరణ పథక కమిటీల మహాసభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగరాజు హాజరై మాట్లాడుతూ, బాలవికాస ఆధ్వర్యంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చెరువుల పూడికతీత, రైతులకు మరియు గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం వంటి కార్యక్రమాలు సమాజ అభ్యున్నతికి దోహదపడుతున్నాయని చెప్పారు. తాను పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సమయంలో బాలవికాసతో కలిసి అనేక గ్రామాల్లో స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు కృషి చేసిన సందర్భాలను ఆయన గుర్తు చేశారు.ప్రజల ఆరోగ్యం కాపాడటంలో పరిశుభ్రమైన త్రాగునీటి ప్రాధాన్యత ఎంతో ఉన్నదని, భవిష్యత్తు తరాలకు శుద్ధమైన నీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.అలాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ స్వగ్రామంలో కూడా బాలవికాస ఆధ్వర్యంలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తున్నామని పేర్కొంటూ, బాలవికాస ప్రతినిధులు మరియు కమిటీ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బాల వికాస ఈడి శౌరెడ్డి, జల వికాస చైర్మన్ లుర్తు కుమార్ రెడ్డి, జల వికాస డైరెక్టర్స్ ప్రతాప్ రెడ్డి, సురేష్ రెడ్డి, బోర్డు మెంబెర్స్, మేనేజింగ్ డైరెక్టర్, బాల వికాస సంస్థ సభ్యులు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, రజాలి, మానస, కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు
# ప్రజలందరిపై ఉండాలి

శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**చిల్పూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,తరంగాలు** :శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 28, తరంగాలు** :వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులు పోగుల నాగరాజు సమక్షంలో సర్ సివి రామన్ ఎఫెక్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్, మోడల్స్ మేకింగ్, ప్రయోగాలు, సైన్స్ ప్లేజ్, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.జీవశాస్త్రంలో వివిధ రకాల వర్కింగ్ మోడల్స్, బ్లడ్ గ్రూప్ టెస్ట్, సూక్ష్మ దర్శిని ప్రయోగాలు, స్పెసిమెన్స్, మరియు డ్రాయింగ్ చార్ట్స్ ప్రదర్శన కార్యక్రమాలు చేశారు.భౌతిక శాస్త్రంలో అయిర్ సైడ్, ఆమ్లాలు, క్షారము గుర్తించడము, విద్యుత్ మరియు దండాయిస్కాంతము ఉపయోగించి అయస్కాంత క్షేత్రము ఏర్పడడం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీక్షించడానికి మండల ప్రజా పరిషత్ ల్యాబర్తి ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో విద్యార్థిని విద్యార్థులు మరియు గాంధీ విద్యా మందిర్ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులు పాల్గొనడం జరిగింది.అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సమావేశం నిర్వహించి వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం 01,మార్చి 2026



## కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయకపోతే

# పోరాటం తప్పదు

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్

మోడీ ప్రభుత్వ దివాళా కోరు విధానాలే కార్మికుల కష్టాలకు కారణం
కార్మికుల హక్కుల సాధనకై సమరసిల పోరాటాలకు సిద్ధంకండి
తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ
తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు ఘనంగా ప్రారంభం
కదం తొక్కిన ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ కార్మికులు
వరంగల్ జిల్లా కేంద్రంలోని సికెఎం ఆసుపత్రి నుండి వరంగల్ పుర వీధుల్లో భారీ ప్రదర్శన ఎరుపెక్కిన వరంగల్ నగర పురవీధులు








**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,తరంగాలు :** తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ విధానం అమలు చేయకపోతే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష పోరాటాలు తప్పవని ఏ ఐ టు సి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ హెచ్చరించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర నాలుగోవ మహాసభలు వరంగల్ జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాలుగో మహాసభల సందర్భంగా వరంగల్ సీకేఎం ఆసుపత్రి నుండి రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ వందలాదిమంది కార్మికులు ఎర్ర జెండాలు చేతపట్టి ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి కదం తొక్కారు. కార్మిక ర్యాలీలో అగ్ర భాగాన తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుల దరువులు మహిళ ఆసుపత్రి కార్మికుల కోలాట నృత్యాలతో వరంగల్ నగరం పురవీధుల గుండా భారీ ర్యాలీతో ఎరుపెక్కింది. అనంతరం శ్రీరామ కళ్యాణమండపంలో నాలుగవ రాష్ట్ర మహాసభలు ప్రారంభ సభ జరిగింది. ముందుగా ఏఐటీయూసీ ఎర్ర పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ఆవిష్కరించగా కార్మిక ఉద్యమంలో అశువులు బాసిన కార్మికో ద్యమ అమరవీరుల స్మారక స్థూపానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాకారులు ఆలపించిన పాటలు కార్మికులను ఎంతగానో ఉత్తేజపరిచాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు ప్రాణాలకు తెగించి రోగుల మలమూత్రాలు ఎత్తిపోస్తు రేయం భవన్లో కనీస వేతనాలకు నోచుకోకుండా కష్టం చేస్తుంటే కార్మికుల కడుపులు మాత్రం నిండటం లేదని ఏజెన్సీ కాంట్రాక్టర్ల జేబుల్లోకి మాత్రం ప్రభుత్వ సంపద వెళుతూ కార్మికుల కష్టార్జితానికి దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాసుపత్రుల కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ఉద్యోగ భద్రతకు నోచుకోకుండా దినదిన గండంగా జీవనం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.నరసింహ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న దివాలా కోరు ఆర్థిక ఉదారవాదం విధానాల ఫలితంగానే కార్మిక వర్గం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ సెక్యూరిటీ పేషెంట్ కర్ సూపర్వైజర్ కార్మికుల జీతభత్యాలు చెల్లింపులకై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏజెన్సీ విధానం పూర్తిగా లోప భుష్టమైనదని దీని ఆసరాగా చేసుకొని కాంట్రాక్టర్లు అవినీతి అధికారులు లబ్ధి పొందుతున్నారు తప్ప కార్మికులకు మాత్రం ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీవోలు ఆదేశాల ప్రకారం మాత్రం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరాకోరక చెల్లించే వేతనాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉండడం చేత కార్మికుల కుటుంబం ఇబ్బందుల పాలవుతున్నాయి అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా చవిచూశాయని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి కార్మికుల సంక్షేమం పట్ల సమగ్రమైన విధానం తీసుకురాలేకపోవడం విచారకరమని అన్నారు. కాలం చెల్లిన పాత ఏజెన్సీలను రద్దుచేసి కార్మికుల 26వేల కనీస వేతనం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ భాషు మియా, ఏఐటీయూసీవరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం లక్ష్మీబాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవిందర్ రెడ్డి,వై ఓమయ్య,యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లా దేవేందర్ రెడ్డి,పి సురేష్,వై ఓమయ్య, తోటా రామాంజనేయులు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్,ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు చెన్న కేశవులు,యండి యకుబ్గోవర్ధన్,ఏ పార్వతి, భోగి ఉపేందర్, సిర్రా దేవేందర్,రామా రాజేష్ కన్నా,కలకోట్ల రాజు, సక్కుభయి డి.సంధ్య, లావణ్య,ఎ రజిత,భి సతీష్, కాల్యాణి, త్రివేణి, సులోచన,శోభ,శంకర్, మదుశుదనాచారి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు







**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి.28, (తరంగాలు):** అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం,అవగాహన సదస్సునునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన ఉన్న డ్రైవర్ల చిన్న నిర్లక్ష్యం వలన అనేక కుటుంబాలకు కోలుకోలేని విషాదాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. వాహనం నడిపే డ్రైవర్ల జీవితాలు మాత్రమే కాకుండా ఇతర రోడ్డు వినియోగదారుల జీవితాలు కూడా వాహనాలు నడిపే వారి చేతుల్లోనే ఉన్నాయని క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వల్ల సొంత జీవితానికే కాకుండా ఇతరుల జీవితాలకి భద్రత లభిస్తుందని వాహన దారులు డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. హరిహర గార్డెన్ లో డ్రైవర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి అనంతరం డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పాత్రికేయులకు హెల్మెట్లను అందజేసి ప్రజలు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేలా ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి అడ్మి న్ గంద్రతి మోహన్, కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్సైలు క్రాంతి కిరణ్, రమేష్ బాబు, కర్ణాకర్, నరేష్ పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు, డ్రైవర్లు, పాల్గొన్నారు.

## ఎల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (తరంగాలు):** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలేపాక శంకర్ తండ్రి ఎల్లయ్య శనివారం పరమపాదించారు. ఈక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ తో పాటుగా కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, శ్రేయోభిలాషులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పెరికేడు పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**రాయపర్తి, ఫిబ్రవరి 28,తరంగాలు :** మండలంలోని పెరికేడు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు ప్రతిభావంతమైన ఆవిష్కరణలు చేసి ప్రదర్శించారు. వాటి పనితీరును వివరిస్తూ ఉపయోగాలను తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవయవాల చిత్రాలను రంగవల్లులతో నేలపై గీసి చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనను గ్రామంలోని యువత ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నరేందర్, వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.




# సైన్స్ నిత్య జీవితంలో ఒక భాగం

### -పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత





**రాయపర్తి, ఫిబ్రవరి 28,తరంగాలు :** సైన్స్ నిత్య జీవితంలో ఒక భాగమని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సైన్స్ దినోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వాటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత మాట్లాడుతూ సైన్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరం అని విద్యార్థులలో సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆలోచనలను, ప్రయోగాత్మకంగా రూపకల్పన చేస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేసేలా ప్రయత్నాలు కొనసాగాలని సూచించారు. గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రల పుస్తకాలను చదవాలని, వారి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణను శ్రీకారం చుట్టేలా బోధన అభ్యాసన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. అందులో ముఖ్యంగా డ్రోన్,సోలార్ పవర్ స్ట్రీట్ లైట్, జ్ఞానేంద్రియాల నమూనా మరియు సోలార్ సిస్టం,నమూనా డిఎన్ఏ, టెలిస్కోప్ ప్రదర్శన, సైన్స్ మ్యాగజైన్స్,వివిధ శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల





ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం 01,మార్చి 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు

# 'స్ఫూర్తి' కార్యక్రమం

వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద





**వరంగల్ ప్రతినిధి, 28 ఫిబ్రవరి, తరంగాలు :** విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధి, మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. శనివారం గీసుగొండ మండలం ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు వంచనగిరి కేజీబీవీలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారు భవిష్యత్తులో సాధించాలనుకుంటున్న లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. విద్యార్థులు భయాన్ని జయిస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని, ఆత్మస్థైర్యం పెంపొందించడమే స్ఫూర్తి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. పరీక్షల నేపథ్యంలో, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల్లో ఉన్న భయాందోళనలు తొలగించి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడానికి ఈ కార్యక్రమందోహదపడుతోందన్నారు. మానసిక దృఢత్వాన్ని పెంపొందించే రెండు లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించి, అందులోని సందేశాలను చర్చించారు. యునిసెఫ్, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలోని 99 ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, నిపుణుల సహకారంతో విద్యార్థులకు పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లు, ఒత్తిడిని ఎదుర్కొనే విధానం, సామర్థ్యాల వికాసంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు. అంతకుముందు పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన పథకం, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీందర్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మేధస్సుకు పదను పెట్టి భవిష్యత్‌లో

# భావి శాస్త్రజ్ఞులుగా ఎదుగాలి








**వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 28,తరంగాలు** :విద్యార్థులు మేధస్సుకు పదను పెట్టి భవిష్యత్‌లో భావి శాస్త్రజ్ఞులుగా ఎదుగాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మైనారిటీ బాయ్స్--1 పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. సాయికుమార్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్, ఎంపీడీఓ రమణ, సైకియాట్రి డాక్టర్ భరత్, సీఐ శ్రీనివాసులు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన ప్రాజెక్టులను అతిథులు ఆసక్తితో పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించుకొని సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించి, ప్రాథమిక హక్కుల గురించి విద్యార్థులకు సులభంగా అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి తన హక్కులు, కర్తవ్యాలపై అవగాహన కలిగి బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని సూచించారు. సైన్స్ నిత్య జీవితంలో ఒక భాగమన్నారు. సైన్స్ లేనిదే ఏదీ లేదని ప్రతి ఒక్కటి సైన్స్‌తో ముడిపడిఉందన్నారు. విద్యార్థి దశలోనే సైన్స్ పై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లయితే ఆ సామాజిక మానసిక శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. మత్తు పదార్థాలు రకరకాల రూపంలో ఉంటాయని, వీటి వినియోగం సరదాగా మొదలయ్యి, క్రమంగా వ్యసనంలా మారి, చివరకు జీవితాన్ని నాశనం చేస్తుంది అని తెలిపారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతారు అని హెచ్చరించారు. మత్తు పదార్థాలు సేవించడం హానికరం మరియు చట్టరీత్యా నేరమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వస్కుల రాజు మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని పరిశోధనాత్మక భావనతో చదువులో రాణించాలని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. అతిథుల సందర్శనతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపిందని ప్రిన్సిపాల్ వస్కుల రాజు ఆనందం వ్యక్తం చేశారు.

> ప్రతి విద్యార్థి తన హక్కులు, కర్తవ్యాలపై అవగాహన కలిగి ఉండాలి
> మత్తు పదార్థాలు సేవించడం హానికరం,చట్టరీత్యా నేరం
> మత్తు పదార్థాల వినియోగం సరదాగా మొదలై చివరకు జీవితాన్ని నాశనం చేస్తుంది
> వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ



## ఘనంగా సైన్స్ డే వేడుకలు



జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(తరంగాలు ): కూనూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రయోగాల ద్వారా శాస్త్ర సూత్రాలను సులభంగా వివరిస్తూ, తోటి విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరురాలు కాటం దేవేంద్ర మాట్లాడుతూవిద్యార్థులకు సరైన అవకాశాలు కల్పిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. అలాగే స్థానిక వార్డు సభ్యురాలు ఇల్లందుల మంజుల మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (తరంగాలు):** శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ లో స్వయం పరిపాలన దినోత్సవం అత్యంత [illegible] జరిగింది. ప్రధానోపాధ్యాయురాలిగా అనుముల అక్షిత,జిల్లా విద్యాధికారిగా నీరటి శ్రవణ్ , డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా కొడిమాల తేజస్విని, వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశానికి పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక వ్యక్తి జీవితంలో హైస్కూల్ విద్య ఎంతోఅపురూపమైనది. అమూల్యమైనది. మరపురానిదని అన్నారు. అలాగే ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థులు పాల్గొనడం ఒక మధుర స్మృతి అద్భుతమైన అవకాశం అని ఆయన అన్నారు. బోధించడం అంటే బాధించడం కాదని ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని ఆయన అన్నారు. న్యాయనిర్ణేతలుగా పసునూరి కవిత, వెంగల జితేందర్, పొరిక మంజుల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా నీరటి శ్రావణి,నీరటి హన్సిక,మందపురి స్నేహిత, తరాల శ్రుతి,వంగపల్లి వరుణ్ తేజ్,చుంచు కార్తీక్,పీఈటీలుగా పొన్నాల అభిలాశ్, ఇంతల విక్రమ్,క్యాంప్ క్లర్కుగా వంగపల్లి భానుతేజ్,ఆఫీస్ సబార్డినేట్ గా పులి శ్రవణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవం కూడా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత,కదారి వసంత,గాదె వెంకటస్వామి, వెంగల జితేందర్... దామెర ఉపేందర్, మోదుగ వనజాత, పొరిక మంజుల,పీడీ భూక్యా వంశీకృష్ణ, ఆర్ట్స్ ఇన్స్ట్రక్టర్ దీకొండ మాధవి,ఆఫీస్ సబార్డినేట్ ప్రశాంత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానించిన

## అంగన్వాడీ టీచర్లు



**మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,ఫిబ్రవరి. 28,( తరంగాలు):**నూతనంగా ఏర్పాటు జరిగి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు ఏముల భారతి, కనుకుల సుభద్ర, మేకల శారద, వల్లందాసు ఉమా,లను ఐసీడీఎస్ సూపర్ వైజర్ దుర్గ, అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, అక్షర అబ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజని, వసంత, నిర్మల, లలిత, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులుగా మూడవసారి ఎన్నిక

జఫర్గడ్ మండలం నుంచి జిల్లా మహాసభ ముగ్గురికి ప్రాతినిధ్యం

**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(తరంగాలు):** పాలకుర్తి నియోజకవర్గం జరిగిన తెలంగాణ రైతాంగ జిల్లా మహాసభలలో మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రాపర్తి సోమయ్య మూడవసారి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే జఫర్గడ్ మండలం నుండి తెలంగాణ రైతు సంఘం నుండి జిల్లా కమిటీలోకి ముగ్గురికి ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన నక్క యాకయ్యను తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన వడ్లకొండ రాజును జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మండలంలోని కూనూర్ గ్రామానికి చెందిన రాయపురం బిక్షపతిని జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో మూడవసారి జిల్లా అధ్యక్ష పదవి మహాసభలో



ఎన్నికైనందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యునికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అంగన్‌వాడీలో సామూహిక సీమంతం,అక్షరాభ్యాసాలు





**పాలెం ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు)** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ సెక్టార్ మహ్మదాపురం బొంద తండా.గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం.గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. మహ్మదపురం. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోడా మంజు , సీడీపీవో కవిత, .హజరయ్యారు. పిల్లలకు అక్షరాభ్యాసాలు, గర్భిణీలకు ఒడి నింపి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా, సర్పంచ్ గోడ మంజు, సిడిపిఓ కవిత మాట్లాడుతూ పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణిగా ఉన్న సమయం నుంచి బిడ్డ పుట్టేవరకు టీకాలు ఇవ్వడం, కాన్పు జరిగేంత వరకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో . సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల, హెచ్ఎం భారతి ,గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రేమ్ నాయక్, మరియు, శ్రీలక్ష్మి ఏఎన్ఎం రేఖ ఇందిరా, ఏ డబ్ల్యు టి శ్వేత, సారిక, జయమ్మ, ఆశ,పూలమ్మ, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు,

# కొత్త పిఆర్సి ఇవ్వకుండా అడ్డుకోవడమే విద్యా కమిషన్ రిపోర్ట్

## -టిజి.టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

**కారేపల్లి, ఫిబ్రవరి 28,తరంగాలు** :కొత్త పిఆర్సి ఇవ్వకుండా అడ్డుకోవడమే విద్యా కమిషన్ రిపోర్ట్ ఉద్దేశమని టిజి.టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మండిపడ్డారు.మీడియాతో తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అకునూరి మురళి చైర్మన్, విద్యా కమిషన్ నివేదించిన రిపోర్ట్ ను పరిశీలిస్తే ఉద్యోగ ఉపాధ్యాయులను అవమానించినట్టుగా ఉందని అన్నారు .వాస్తవ వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల జీతాలపై, ఉపాధ్యాయ అర్హత లపై అశాస్త్రీయమైన నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడాన్ని తప్పుబట్టారు.అవునూరి మురళి మీద అపారమైన గౌరవం ఉండేది.ఇప్పటికే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్ లేక మండల, జిల్లా స్థాయి పర్యవేక్షణ పోస్టు లన్ని ఖాళీగా ఉండి ఇంచార్జ్‌తో నడుస్తున్నాయి.ఒక వైపు డిఈఓ ఆఫీసు లో 5 నుండి ఆరు గురు ఉపాధ్యాయులు ఫారిన్ సర్వీస్ మీద డిప్యుటేషన్ దానికి తోడు ఈ మధ్య కాలంలో ప్రతి పాఠశాలలో ప్యానెల్ ఇన్స్పెక్షన్ పేరిట జిల్లాకు సుమారు 50 మందిని పూర్తి స్థాయిలో డిప్యుటేషన్ ఇచ్చి పాఠశాలకు దూరం చేయడం వంటివి చేస్తున్నారు.ఇలా రెగ్యులర్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపడంలో ఉద్దేశం ఏంటిది.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1700 మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ మీద ఉంటే పేద విద్యార్థులకు చదువు ఎలా వస్తుందని మండి పడ్డారు.దేశంలో గాని,రాష్ట్రంలో గానీ ఏ పిల్లవాడు చదువుకు దూరం కావద్దు ప్రతి ఒక్క పిల్లవాడు చేసుకోవాలనే ఉద్దేశంతో ఒక కిలో మీటర్ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు ఉద్దేశం.ఉద్దేశం చాలా మంచిది కానీ చిన్న చిన్న ఆవాస ప్రాంతాలు అవ్వడం ఇద్దరూ పిల్లలు చాలు అనే నినాదంతో తల్లిదండ్రులు. ఈ కారణం వలన విద్యార్థులు తగ్గిపోవడం, విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తి పడిపోవడం జరుగుతుందని వాపోయారు.కానీ చదువు చెప్పకపోవడం వలన పిల్లలు లేరనే నెపం నెట్టిన భరించామని తెలిపారు.ఈ కారణంగా రాష్ట్రంలో వేల ప్రాథమిక పాఠశాలలో ఒక్కరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులే పనిచేస్తుండడం గమనార్హమని చెప్పారు.వాస్తవానికి ఉన్న ఒక్కరు లేదా ఇద్దరూ ఉపాధ్యాయులు ఐదు తరగతులకు గాను 18 సబ్జెక్టు లు ఎలా బోధిస్తారో సలహా ఇవ్వండని,విద్యా బోధన ఎలా మెరుగు అవుతుందో చెప్పండని చెప్పుకొచ్చారు.సమాజం కార్పొరేట్ మాయలో పడి తల్లిదండ్రుల ఆలోచన సరళి రోజు రోజుకు మార్పు వచ్చి మనకు తిండి లేకపోయినా పర్వాలేదు.అసలే ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలను బాగా చదివించాలని అది కూడా దేశంలో టాప్ కాలేజ్ లు ఐఐటీ , ఎయిమ్స్ , డిఫెన్స్ వంటి కాలేజీ లలో చదివించాలని చూస్తుంటే మన ప్రభుత్వ పాఠశాలలో ఒక వైపు డిప్యూటేషన్ వ్యవస్థ వలన పర్యవేక్షణ లోపం, మరో వైపు ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు బోధించాల్సింది 18 సబ్జెక్టులు!ఐఐటీ , నీట్ ,ఎన్ డి ఎ సిలబస్ కు తగ్గట్టు పాఠ్య పుస్తకాలు లేకపోవడం వంటి వాటి మీద నివేదిక ఇవ్వాల్సింది పోయి ఉపాధ్యాయుల సాలరీ మీద నివేదిక ఇవ్వడం విడ్డూరం



ఉందని మండిపడ్డారు.జీతాలు (సాలరీ) అనేది ప్రస్తుతం ఉన్న నిత్య అవసర ధరలకు,జీవన ప్రమాణాలకు అనుగుణంగా ఇచ్చేది. ఇప్పుడున్న పరిస్థితుల్లో జీవన ప్రమాణలకు తట్టుకునే పరిస్థితిలో ఉద్యోగస్తులు లేరని అన్నారు.వేతన జీవుడు నెల చివర వస్తే జేబులో చిల్లి గవ్వ ఉండట్లేదని వాపోయారు.వాస్తవానికి నివేదిక ఇచ్చే ముందు వస్తే మోస్ట్ సీనియర్ ఉపాధ్యాయుల నుండి లేదా ఉపాధ్యాయ సంఘ నాయకుల నుండి సలహా సూచనలను కూడా పరిగణలోకి తీసుకొని ఉంటే బాగుండేదని అన్నారు.ఇంచార్జి వ్యవస్థ వలన పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో ఉపాధ్యాయులలో కొంత చిత్తశుద్ధి కొరవడిన విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం.ప్రభుత్వ పాఠశాలలు బాగుపడాలంటే ఎఫ్ ఆర్ ఎస్ అవసరం ఉందని ఉపాధ్యాయుల హాజరు శాతం పెరిగిందని నివేదిస్తే అన్ని ఉపాధ్యాయ సంఘాలు స్వాగతించాయి.ప్రభుత్వ పాఠశాలలో చదివేది ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, పేద పిల్లలే. ఎఫ్ ఆర్ సీవలన హాజరు శాతం పెరిగిందనిచెప్పుకొచ్చారు.అక్కడక్కడ వ్యక్తిగత ఇబ్బందులు,ఆరోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయలు ఇన్ టైమ్ లో ఎఫ్ ఆర్ సీ దిగాలనే తొందర్లో ప్రమాద బారిన పడుతున్నారని అన్నారు.ఏది ఏమైనపట్టికీ ఈ మధ్య కాలంలో ఏ ప్రభుత్వం వచ్చిన ఉపాధ్యాయుల మీద పడి ఏడవడం పరిపాటి అయ్యిందని అన్నారు.గత కొత్త కాలంగా ఇటు ప్రభుత్వాలు,అటు అధికారులకు గొప్పలకు వెళ్లి కొత్త కొత్త పాలసీ తెచ్చి మండల,జిల్లా పరిషత్,ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశమో ఏంటో తెలియదని అన్నారు.గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేయడం మండల, జిల్లా,ప్రభుత్వ పాఠశాలలో బాగా చదివే విద్యార్థులు ఎంట్రన్స్ ద్వారా ఆయా గురుకులల్లో అడ్మిషన్ తీసుకొని వెళ్లిపోవడం, మండల,జిల్లా మరియు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం సహజమని అన్నారు.ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ స్కూల్ పేరిట ప్రతి నియోజక వర్గానికి ఒకటి ఇవ్వడం చేస్తున్నారు.ఈ పాఠశాలలో అడ్మిషన్ లు కూడా మండల,జిల్లా పరిషత్,ప్రభుత్వ పాఠశాల నుండే పోవాలని అన్నారు. పేద విద్యార్థుల కోసం ఇలాంటి పాఠశాలల ఏర్పాటు ఉద్దేశం మంచిదే కానీ ప్రభుత్వ ఉపాధ్యాయుల వైపు నుండి కూడా ఇబ్బందులు చూడాలన్నారు.ప్రైవేట్ కార్పొరేట్, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ కావడం వలన చాలా మంది పేద విద్యార్థులు రాత పరీక్షల ద్వారా ఆ స్కూల్ లో అడ్మిషన్ తీసుకోవడం వలన మండల,జిల్లా పరిషత్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తగ్గిన,ఎటువంటి ఇబ్బందులు ఉన్న తట్టుకొని విద్యా బోధన చేస్తుంటే ఉపాధ్యాయుల మీద ఏడుపు కరెక్ట్ కాదని అన్నారు.

# మానవాళి అభివృద్ధికి వైజ్ఞానిక శాస్త్రం కీలకం

### ప్రిన్సిపల్ ధారా సావిత్రి
### ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు






**కారేపల్లి, ఫిబ్రవరి 28,తరంగాలు** :ఆధునిక మానవాళి అభివృద్ధికి వైజ్ఞానిక శాస్త్రం కీలకమైందని ప్రిన్సిపల్ ధారా సావిత్రి అన్నారు.కారేపల్లి మైనారిటీ వెల్ఫేర్ గురుకుల వైరా గర్ల్స్ -1పాఠశాల, కళాశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ డే లో భాగంగా ఆ పాఠశాల విద్యార్థినిలు సైన్స్ కు సంబందించిన అనేక రకాల విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి అధునిక జీవితంలో మానవులకు సైన్స్ విజ్ఞానం చాలా అవసరమన్నారు. విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రాణిస్తారని తెలిపారు.సైన్సుతోనే సాంకేతిక నైపుణ్యం సాధ్యమని సైన్సుపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని కోరారు.ఈ ప్రదర్శనలో ఆ పాఠశాల ప్రిన్సిపల్, టీచింగ్ స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆమనగల్ దశను మారుస్తా

**ఆమనగల అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ,తరంగాలు ప్రతినిధి** కల్వకుర్తినియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆమనగల్ మున్సిపల్ లో 12 మరియు 13 వార్డులలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ , వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి,వార్డు పుల్లారెడ్డి అనూష, నాగిళ్ల జగన్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మున్సిపల్ అధ్యక్షులు వసుపుల మనయ్యా, ఆమనగల్ మున్సిపల్ అన్ని వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఎన్, ఎస్, యు,ఐ నాయకులు ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కారేపల్లి, ఫిబ్రవరి 28,తరంగాలు** :జాతీయ సైన్స్ దినోత్సవం సందర్బంగా సింగరేణి గురుకుల పాఠశాలలో సైన్స్ ఎక్స్పో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు రకరకాల సైన్స్ ప్రాజెక్టను తయారుచేసి వాటిని ప్రదర్శించి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సైన్స్ ఎక్స్పోలో ఉపాధ్యాయులు, పిల్లలు, కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**జఫర్గడ్ ప్రతినిధి ఫిబ్రవరి 28,(తరంగాలు):** గురువారం రోజున ఉద్యోగ విరమణ పొందిన సందర్బంగా సన్మానిచ్చిన అంచురి సురేష్ ఉపాధ్యాయున్ని గా పదవి విరమణ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంచులు యుగేందర్ ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమేశ్వర్, కోశాధికారి ఇమ్మడి అశోక్రేవూరి శ్రీనివాస్, గందె సోమన్న, హరి శంకర్,బజ్జూరి సుధీర్, పటూరి శ్రీధర్, అంచురి శీను,రేవూరి రమేష్,పటూరి వెం చిటిమల్లికృష్ణమూర్తి,దాంశెట్టి రామయ్యల్, బజ్జురి సంతోష్, అల్లూరి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు

## వీడిపోమంటు వీడుకోలంటు వెళ్ళిపోతున్నాము



### పదవ తరగతి విద్యార్థులు
### అలరించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి. 28, తరంగాలు**:కేసముద్రంమండలం కేంద్రంలోని కల్వల, మోడల్ స్కూల్ కళాశాల పదవ తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థుల తో పాటు అధ్యాపక బృందం శనివారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఐదు సంవత్సరాల తమ తో అధ్యాపకులతో ఉన్న అనుబంధాన్ని భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. మధుర జ్ఞాపకాలను,తీపి గుర్తులను చెప్పుకుంటూనే ఇక ఎక్కడెక్కడ చదువుతామో,ఏం చేస్తామో,ఎక్కడ స్థిరపడిపోతామో అంటూ ఒక్కొక్కరుగా భవిష్యత్తును ఆవేదనాభరితంగా కంఠ స్వరంతో వివరించారు. ప్రిన్సిపల్ పరిమి నవీన్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో పాఠశాల దశ ఎంతో కీలకమని, ఇక్కడ పొందిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు వారి భవిష్యత్‌ను దిశానిర్దేశం చేస్తాయన్నా రు.అధ్యాపకులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ విలువైన సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలు అలరిస్తూ ఉత్సాహాన్ని నింపాయి.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పార్థసారథి, వీరబాబు, కృష్ణ నాయక్, పూర్ణ నాయక్, చంద్రమోహన్, చంద్రశేఖర్, సోమయ్య, నరసయ్య, వేద ప్రకాష్, ఫిలిప్ శ్వేత, జయ రేఖ, విజయ కుమారి, లలిత, యాకన్న , అధ్యాపకేతర తదితరులు

## సైన్స్ ఎక్సిబిట్స్ ను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రమ



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి. 28,( తరంగాలు )**:కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్సిబిషన్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరై కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు ప్రారంభించరు.పిల్లల ఏర్పాటు చేసిన వివిధ ప్రయోగాలను వీక్షించి అభినందించారు.ఈ సందర్భంగా అల్లం రమ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థిని, విదార్థులు కష్టపడి చదవాలని, భవిష్యత్తులో ఉన్నతా శీకారులకు చేరుకోవాలని అన్నారు, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించి సమాజంలో పెరు ప్రఖ్యాతలు తీసుకరావలి అని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగులపాటి ఉమాకర్,అల్లం గణేష్ యాదవ్,భుక్య అరుణ్,పాల ముకేష్, కోదండ పని,కాట్రేవుల హరి కృష్ణ,రాజా శేఖర్,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు,తదితరులు ఉన్నారు.

## ఇల్లందులో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి, 28( తరంగాలు):** ఇల్లందు పట్టణంలో కులవృత్తినే జీవనాధారంగా మలుచుకున్న మేరుకుల బంధువులందరికీ టైలర్స్ డే శు భాకాంక్షలు తెలుపుతూ, కమ్యూనిటీ హాల్ కాకతీయ నగర్ నందు,మేరు సంఘం అధ్యక్షులు సింగు రమేష్ ఆధ్వర్యంలో. పెద్దలు మాడిశెట్టి బిక్షపతి,దీకొండ నాగరాజు,పాల్గొని మాట్లాడుతూ,చేతి వృత్తిలో అతి ముఖ్యమైన వృత్తి టైలరింగ్ అని అన్నారు. ఫిబ్రవరి 28 రోజున టైలర్స్ డేగా జరుపుకుంటారని తెలిపారు. కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ ఓవే ఫోటోకు నివాళు లర్పించి. ఘనంగా టైలర్స్ డే ను నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు. కీర్తి సత్యనారాయణ,గూడూరు శ్రీనివాస్,స్టార్ విన్ నాగరాజు, దీకొండ రాజారావు, దీకొండ వెంకటేష్, గట్ల ప్రవీణ్, మాడిశెట్టి రవి, కీర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం 01,మార్చి 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# సైనిక్ స్కూల్ ఫలితాల్లో 'ఆజాద్' ప్రభంజనం

**యాభై మంది పరీక్ష రాస్తే 45మంది క్వాలిఫై**
**అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక సెంటర్**
**గత సంవత్సరం స్టేట్ మూడో ర్యాంక్ సొంతం**
**జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు**
**కైవసం చేసుకున్న విద్యార్థులకు సన్మానం**
**హర్షం వ్యక్తం చేసిన ఆజాద్ యాజమాన్యం**
**కోచింగ్ సెంటర్లో మిన్నంటిన సంబరాలు**



**కూసుమంచి, ఫిబ్రవరి 28 ( తరంగాలు) :** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు. శుక్రవారం రాత్రి విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ పొందిన 50మంది విద్యార్థులలో 45మంది అర్హత సాధించారని తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో మూడవర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించిన ఆజాద్ విద్యార్థులు ఆ ఆనందం మరువకముందే మళ్లీ తామేంటో నిరూపించి అత్యధికమంది క్వాలిఫై కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

### మిన్నంటిన సంబరాలు..

తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన విద్యార్థులు 45మంది అర్హత సాధించడంతో పాఠశాల ఆవరణంలో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ గత సంవత్సర ఫలితాల్లో కూడా అద్భుతమైన ప్రదర్శనతో నవోదయ 30 సీట్లు, ఏకలవ్య 14 సీట్లు, రాష్ట్రస్థాయిలో స్టేట్ సైనిక్ మూడో ర్యాంకు, వందలోపు 14 ర్యాంకులు బ్యాక్ లాగ్ వేకెన్సీ లో 36 సీట్లు సాధించిన ఏకైక సంస్థగా జిల్లాలో ఆజాద్ కోచింగ్ సెంటర్ మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జానిమియా మాట్లాడుతూ గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే, రానున్న



ఫలితాలలో ఈ సంవత్సరం ఇంకా మెరుగైన విజయం సాధిస్తామనే విశ్వాసం వ్యక్తపరిచారు. అందుకు నిదర్శనమే ఈ ఫలితాలు అన్నారు. అంతేకాదు మమ్మల్ని నమ్మి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన విద్యార్థి తల్లిదండ్రుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమని తెలిపారు. ఈ గెలుపునకు కారణమైన విద్యార్థులకు, శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహరుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన -ఎస్పీ రోహిత్ రాజ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి, 28( తరంగాలు):** ఇల్లందుకు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ రెండు రోజుల క్రితం సుదిమళ్ళ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని చూడటం జరిగింది. అలాగే ఆక్సిడెంట్ కి గల కారణాలని ఇల్లందు డి.ఎస్.పి వెంకన్న బాబు ఎస్పీకి వివరించడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా సంబంధిత నేషనల్ హై వే అధికారుల సహకారంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పి అధికారులకు సూచించారు

# గుడివాడ నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించిన

**- తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్**



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి,28( తరంగాలు):** ఇల్లందు పట్టణంలోని షాలిమార్ హెయిర్ స్టైల్ యాజమాన్యులు గుడివాడ నాగేశ్వరరావు కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఈరోజు వారి దశదిన కార్యక్రమంలో భాగంగా పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్, ఇల్లందు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఈ కార్యక్రమంలో వారి వెంట మడత అభిమానులు, పట్టణ నాయకులు,ఏక్తా హౌస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవితంలో సైన్స్ ఒక భాగం

**-విస్డం పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్**





**పర్వతగిరి, తరంగాలు(ఫిబ్రవరి 28):** మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థుల ఎగ్జిబిట్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. విద్యార్థులు తాము రూపొందించిన శాస్త్రీయ ప్రదర్శనలను ప్రదర్శించి వారి సృజనాత్మకతను చూపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, డైరెక్టర్స్ సుధాకర్, శ్రీనివాస్ లతో కలిసి సి.వి. రామన్ చిత్ర పటానికి పూలమాలవేసి విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ అనేది మానవ జీవితంలో ఒక భాగమని, మానవ నాగరికత అభివృద్ధి చెందడానికి శాస్త్రీయ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడిందని రాబోయే కాలంలో అసాధ్యాలను సుసాధ్యాలు చేస్తుందని, సైన్స్ లేని ప్రపంచాన్ని మనము ఊహించలేము అన్నారు. విద్యార్థులు తమ ఆలోచన శక్తిని, సృజనాత్మకతను జోడించి భవిష్యత్తులో భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందాలని, చంద్రశేఖర వెంకట రామన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలలో మరియు క్విజ్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు ఇంద్రజ, సునీత,పూజిత, సుమలత, శ్రీలేఖ,స్వాతి,మౌనిక,మానస, స్వస్తిక,కస్తూరి,ధరణి తదితరులు పాల్గొన్నారు.

# గాదె ఇన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన

**శాసన సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**





**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(తరంగాలు ):**మండలం లోని సాగరం గ్రామం లో గాదె ఇన్నయ్య తండ్రి సాల్మన్ రెడ్డి పరమపదించిన విషయం తెలుసుకుని వారి స్వగృహానికి చేరుకునిభౌతికకాయానికి మాజీ మంత్రి దయాకర్ రావు తో కలిసి నివాళు లర్పించారు. సాల్మన్ రెడ్డి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు హరీశ్ రావు ధైర్యం చెప్పారు.ఆయన వెంట స్టేషన్ ఘనపూర్ మాజీ శాసన సభ్యులు డా తాటికొండ రాజయ్య,మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్,పెద్ది సుదర్శన్ రెడ్డి,నాగుర్ల వెంకన్న,ఎర్రోళ్ల శ్రీనివాస్,గ్రామ యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆపదలో ఆపద్బాంధవుడు

**రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్**





**కల్వకుర్తి ఫిబ్రవరి 28 తరంగాలు ప్రతినిధి:**కడ్తాల్ మండల కేంద్రంలోని పెద్ద వేము లోని భావి తండా కు చెందిన రమావత్ సక్రు నాయక్ నిన్న సాయంత్రం మృతి చెందడం జరిగింది. మాజీ సర్పంచ్ శ్వేతా భూనాథ్ నాయక్ ద్వారా సమాచారం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుండి రమావత్ సక్రు నాయక్ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పి ఎలాంటి అవసరం ఉన్నా సహాయ సహకారాలు చేయడానికి తాను ఉన్నామని భరోసా కల్పించి సక్రు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే స్థానిక సర్పంచ్ గోపి నాయక్ 4000 రూపాయలను రమావత్ సక్రు నాయక్ కుటుంబానికి అందించారు. ఇట్టి మొత్తాన్ని సక్రు నాయక్ కుటుంబా సభ్యులకు 9000 రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంలో నిరుపేదలకు అనాథలకు అభాగ్యులకు ఆపదలో ఆదుకునే ఏకైక వ్యక్తి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మండలమాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైసిగండి సర్పంచ్ ప్రేమ జోహార్ లాల్ నాయక్ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ ఉపసర్పంచ్ గోపాల్ నాయక్ నాయకులు లక్ష్మణ్ మోహన్ నరేష్ శ్రీకాంత్ శివ గోపాల్ రాజు శీను నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సైన్స్ ఫేర్ నిర్వహణ



**జఫర్గఢ్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(తరంగాలు):**మండలం లోని గురుకులం పాఠశాలలో సైన్స్ ఫేర్‌ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, శాస్త్రీయ ఆలోచనలను మరింతగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నందుకు అభినందనలు తెలిపారు. శాస్త్రీయ ఆవిష్కరణల ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు